www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -122 గురువారం 31 జూలై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# మరో కొత్త డిస్కమ్

## కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు

### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్,జూలై30ప్రజావినికిడి,**
రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు- చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల



ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకుమిగతాది 2లో...

# ఉగ్రవాదం వీడితేనే పాక్‌కు సింధుజలాలు

- కీలక ప్రకటన చేసిన విదేశాంగ మంత్రి జై శంకర్
- సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని వెల్లడి
- నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన
- నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య



**జూలై30ప్రజావినికిడి,**
పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు.
సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. మిగతాది 2లో...

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



# మరో ఎన్‌కౌంటర్..

### జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

- పూంచ్ సెక్టార్‌లో ఉదయం ఎన్‌కౌంటర్
- ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు కాల్పులు
- ఇద్దరు ముష్కరులు హతం.. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా అనుమానం



# వెట్టి విముక్తి రాష్ట్రంగా తెలంగాణ



- ఇందిరమ్మ ఇళ్లలో వారికి ప్రాధాన్యం
- సిఎం దృష్టికి సమస్య తీసుకెళతా
- కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్,**జూలై30ప్రజావినికిడి,** తెలంగాణను వెట్టి చాకిరీ విముక్తి రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించిన కార్మికులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, ఆర్థిక సహకారం కూడా అందిస్తుందని ప్రకటించారు.ప్రతి నియోజకవర్గానికి ప్రతి ఏడాది కేటాయిస్తున్న 3500 ఇందిరమ్మ ఇళ్లలో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరుతానని మంత్రి పేర్కొన్నారు. జాతీయ వెట్టి చాకిరి విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ, తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘం, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు బుధవారం నగరంలో జరిగింది.



# నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16...

- విజయవంతంగా కక్ష్యలోకి 'నైసార్'
- నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహం నైసార్
- నైసార్ ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్16 ప్రయోగం విజయవంతమైందన్న ఇస్రో

అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో సంయుక్తంగా రూపొందించిన నైసార్ ఉపగ్రహాన్ని మోసుకుంటూ, భారత వాహన నౌక జీఎస్ఎల్వీ-ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది.మిగతాది 2లో...

# భారత్‌పై 25 శాతం సుంకాలు

- ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించిన ట్రంప్
- అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్న ట్రంప్
- మిత్ర దేశమైనప్పటికీ భారత్‌తో వ్యాపారం తక్కువేనని వెల్లడి



**జూలై30ప్రజావినికిడి,**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలు చేపట్టారు. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. అమెరికా వస్తువులపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.మిగతాది 2లో...



# 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

2లో.

- శంషాబాద్ సమీపంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ లో
- సిట్ అధికారులు సోదాలు
- ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో హైదరాబాద్ నగరంలోని సోదాలు

# భారత్‌కు సునామీ ముప్పు లేదు..

- భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ
- భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు
- భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ



2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# భారత్‌కు సునామీ ముప్పు లేదు..

### భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ

### భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు

### భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ

**జూలై30ప్రజావినికిడి,**
రష్యాను భారీ భూకంపం కుదిపేసిన విషయం తెలిసిందే. రష్యా తీరంలోని కంచట్కా ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోవ్స్క్ తూర్పు దిశగా 136 కిలోమీటర్ల దూరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రతను 8.8గా గుర్తించారు. ఈ భూకంపం తీవ్రతతో రష్యాతో పాటు జపాన్, అమెరికా తీర ప్రాంతాలను సునామీ తాకింది.

ఈ క్రమంలో భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఇన్‌కాయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) స్పందించింది. భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని స్పష్టం చేసింది. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని తెలిపింది. ఈ మేరకు ఇన్‌కాయిస్ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్టు చేసింది. "కంచట్కా తూర్పు తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. అనంతరం సునామీ తాకింది. అయితే, దీని కారణంగా భారత్‌కు సునామీ ముప్పు లేదు. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదు" అని ఇన్‌కాయిస్ తన ట్వీట్‌లో రాసుకొచ్చింది. ఇక, ఈ భూకంపం తర్వాత రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీరప్రాంతాలను సునామీ తాకింది. అమెరికాలోనూ హెచ్చరికలు ఇచ్చారు. హవాయి ద్వీపంలో అప్రమత్తత ప్రకటించారు.

# ఉగ్రవాదం వీడితేనే పాక్‌కు సింధుజలాలు

(మొదటి పేజీ తరువాయి)
నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు.
ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

# మరో ఎన్‌కౌంటర్..

### జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

**జూలై30ప్రజావినికిడి,**
జమ్మూకశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. పూంచ్ సెక్టార్‌లో ఈ రోజు ఉదయం చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హత మార్చిన రోజుల వ్యవధిలోనే ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.
పూంచ్ సెక్టార్‌లోని జెన్ ప్రాంతంలో కంచె వెంబడి బుధవారం ఉదయం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు వెంటనే కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ఇద్దరు ముష్కరులు హతమయ్యారు. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది.కాగా, సోమవారం ఉదయం దాచిగామ్ నేషనల్ పార్క్ సమీపంలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి.
ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్టు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్జా కూడా హతమైనట్టు పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్ముకశ్మీర్ పోలీసులు పాలుపంచుకొన్నట్టు పేర్కొన్నారు.

# టెక్ దిగ్గజాలతో బాబు బిజి బిజీ

(మొదటి పేజీ తరువాయి) కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు చెప్పారు.
వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్ లేతో చంద్రబాబు చర్చించారు. రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సముఖత వ్యక్తం చేశారు.పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్ కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్-ఎస్ఎంబీసీ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్ తో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై ఎస్ఎంబీసీ ప్రతినిధితో చంద్రబాబు మాట్లాడారు.ఇందులో భాగంగా ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నామని చంద్రబాబుకు ఎస్ఎంబీసీ ప్రతినిధి రాజీవ్ కన్నన్ వివరించారు. అలాగే గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై టెమసెక్ హెల్డింగ్స్ ప్రతినిధి దినేశ్ ఖన్నాతో సీఎం చర్చించారు.
దాంతో వివిధ రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు తమ కంపెనీ సిద్ధంగా ఉందని దినేశ్ ఖన్నా తెలిపారు. ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని దినేశ్ ఖన్నా హామీ ఇచ్చారు.

# భారత్‌పై 25 శాతం సుంకాలు

(మొదటి పేజీ తరువాయి)
రష్యా నుంచి భారత్ సైనిక ఉత్పత్తులను, ముఖ్యంగా చమురును ఎక్కువగా దిగుమతి చేసుకుంటోందని ఆయన తెలిపారు. వాటిపై పెనాల్టీ విధించనున్నట్లు వెల్లడించారు. మిత్రదేశమైనప్పటికీ భారత్‌తో తమ వ్యాపారం తక్కువగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు.
అమెరికా విధించిన గడువు మేరకు భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇంకా కుదరలేదని ఆయన తెలిపారు. ఈ కారణంగా సుంకాన్ని విధించినట్లు వెల్లడించారు.
అయితే, ఆగస్టు 1 వరకు చర్చల్లో ఫలితం తేలకుంటే సుంకాన్ని విధిస్తానని ప్రకటించిన ట్రంప్, గంటల వ్యవధిలోనే తన నిర్ణయాన్ని మార్చుకొని సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. భారత్ రష్యాతో స్నేహ సంబంధాలు కొనసాగించడం, కొన్ని రోజులుగా రష్యా నుంచి ముడి చమురు, ఆయుధాలను కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

# నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16...

(మొదటి పేజీ తరువాయి)
అత్యంత శక్తిమంతమైన అబ్జర్వేషన్ శాటిలైట్ నైసార్ ను విజయవంతంగా కక్ష్యలోకి చేర్చింది. ఈ ఉపగ్రహం బరువు 2,393 కిలోలు. నైసార్ అంటే నాసా ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్. ఇందులో ఉండే రెండు భారీ డిష్ ల వంటి నిర్మాణాలు భూమిపైకి మైక్రోవేవ్, రేడియో వేవ్ సంకేతాలు పంపుతాయి. ఆ సంకేతాలు భూమిని తాకి పరావర్తనం చెంది తిరిగి శాటిలైట్ ను చేరతాయి. నైసార్ లోని సాంకేతిక వ్యవస్థలు ఆ సంకేతాలను విశ్లేషించి చిత్రాలుగా రూపొందిస్తాయి. ప్రకృతి విపత్తులను ఇది ముందుగానే అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తుందని భావిస్తున్నారు. ఇస్రో అత్యంత చవకగా రాకెట్ ప్రయోగాలు చేపట్టడం గమనించిన నాసా... ఈ ఉపగ్రహ ప్రయోగం కోసం ఇస్రోతో జట్టుకట్టింది.

# 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

శంషాబాద్ **జూలై30ప్రజావినికిడి,**
ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు జరుపుతూ ఈరోజు వేకువజామున భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి సూచనల మేరకు 12 బాక్సుల్లో భద్రపరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు.కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం ఆధారంగా శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఏ1 రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు ఏ40 వరుణ్, ఏ12 చాణక్య ఈ రూ.11 కోట్లు దాచినట్లు సిట్ విచారణ సందర్భంలో



అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. నిందితుల సమాచారంతో సిట్ అధికారులు హైదరాబాద్ నగరంలో పది ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు.

**విజయవాడ సిట్ కార్యాలయానికి వరుణ్ పురుషోత్తం**
ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తంను విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన ఆయనను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఏపీ లిక్కర్ స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి గ్యాంగ్‌లో వరుణ్ పురుషోత్తం కీలక వ్యక్తి.
ఆయనపై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ సైతం జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో మద్యం కుంభకోణానికి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. ఆయన వాంగ్మూలం ఆధారంగా హైదరాబాద్ శివారులో పట్టుబడిన రూ. 11కోట్ల నగదును విజయవాడకు చేర్చారు. మరింత సమాచారం కోసం వరుణ్ పురుషోత్తంను సిట్ అధికారులు విచారిస్తున్నారు.

# హౌజింగ్ బోర్డులో భూములు బంగారమే

### ఎకరాకు రూ.65.34 కోట్లు పలికిన వేలం ధర



హైదరాబాద్,**జూలై30ప్రజావినికిడి,** :హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ మరోమారు వార్తల్లోకి ఎక్కింది. గతంలో ఇక్కడ ఏకంగా రెండు లక్షల వరకు గజం వేలంలో అమ్ముడయ్యింది. తాజాగా ఓపెన్ ప్లాట్ల ధర రికార్డు సృష్టించింది. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎకరా స్థలాన్ని రూ.65.34 కోట్లకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు ఆన్‌లైన్ వేలం ద్వారా కొనుగోలు చేశారు. హౌసింగ్ బోర్డు అధికారులు బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 11 బిడ్లు దాఖలయ్యాయి. నలుగురు బిడ్డర్లు వేలం పక్రియలో పాల్గొన్నారని హౌసింగ్ బోర్డు వైస్‌ఛైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. మరోవైపు హైదరాబాద్ పరిసరాల్లోని రాజీవ్ స్వగృహ గే-టె-డ్ కమ్యూనిటీ-ల్లోని ఫ్లాట్ల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.26కోట్ల ఆదాయం వచ్చిందని హౌసింగ్ బోర్డు అధికారులు తెలిపారు.

# వెట్టి విముక్తి రాష్ట్రంగా తెలంగాణ

ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి వెట్టిచాకిరి, అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ను 8069 434343 ఆవిష్కరించారు. వెట్టి చాకిరిని నిషేధించి దశాబ్దాలు గడుస్తున్నా.. ఇప్పటికి కొనసాగడం అత్యంత దురదృష్టకరమని, మానవత్వానికి మచ్చ అని అభివర్ణించారు. ఇకనుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. విముక్తి కలిగించిన కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం అందించనున్నామని, బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200కు పైగా పెట్టి చాకిరి విముక్తి కార్మికులు పాల్గొన్నారు. వారు ఎదుర్కొన్న బాధల గురించి విన్న తర్వాత ప్రముఖ నటి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి మాటలు తన మనసును కదిలించాయని, ఈ మహిళలకు తన పూర్తి సహకారం ఉంటు-ందని అమల ప్రకటించారు. కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరికి పాల్పడుతున్న వ్యాపారులు, గుత్తిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు- చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి:ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్,జూలై30ప్రజావినికిడి,**రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానం తీసుకువస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏక్ పోలీస్ విధానం అమలుచేయాలని కానిస్టేబుళ్లు గతంలో నిరసన తెలిపారని అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏక్ పోలీసు విధానం కావాలని ఆందోళన చేసిన పదిమందిని పోలీసు ఉన్నతాధికారులు డిస్మిస్ చేశారని అన్నారు. కానిస్టేబుళ్ల తల్లిదండ్రులకు, భార్య, పిల్లలకు దూరంగా ఉండి తెలంగాణ స్పెషల్ పోలీసులు పని చేశారని అన్నారు. స్పెషల్ పోలీసులకు నెలకు ఎనిమిది రోజులు లీవ్ ఉండేదని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నెలకు నాలుగు రోజులు మాత్రమే సెలవు ఇస్తామని చెప్పారని తెలిపారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌కు కానిస్టేబుల్స్‌ను పిలిపించి మాట్లాడలేదని, ఎలాంటి విచారణ లేకుండా పదిమంది స్పెషల్ కానిస్టేబుళ్లను డిస్మిస్ చేశారని ఆరోపించారు.పోలీసు శాఖ మిగతా శాఖలకంటే విభిన్నంగా పనిచేస్తుందని అన్నారు. సీఎం రేవంత్



రెడ్డి, డీజీపీ మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. డిస్మిస్ అయిన పదిమంది కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయలేదని, పోలీసు ఉన్నతాధికారులను దూషించలేదని అన్నారు. ఈ వ్యవహారంలో మొత్తం 39 మంది స్పెషల్ కానిస్టేబుల్స్ ను సస్పెండ్ చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో 50 వేల పోలీసు ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు. స్పెషల్ కానిస్టేబుల్స్ శ్రీమంతులు కాదన్న ఆయన పది కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. తెలంగాణ పోలీసు శాఖకు కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, కమాండ్ కంట్రోల్ రూమ్ ను కేసీఆర్ హయాంలోనే కట్టారని అన్నారు. కానిస్టేబుళ్లను ముందుపెట్టి రాజకీయాలు చేయాలనే ఆలోచన బిఆర్ఎస్‌కి లేదని అన్నారు. **డిస్మిస్ అయిన కానిస్టేబుళ్ల కుటుంబాలు కేటీఆర్ కలిస్తే తప్పు ఏమిటి..?** ప్రభుత్వం డిస్మిస్ చేసిన కానిస్టేబుళ్ల కుటుంబాలను కేటీఆర్ కలిస్తే తప్పు ఏమిటని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. రూల్స్ ఎగ్జామిన్ చేసి డిస్మిస్ చేసిన పదిమంది స్పెషల్ కానిస్టేబుళ్లను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్పెషల్ కానిస్టేబుల్స్‌పై ఎక్కడ క్రిమినల్ కేసులు బుక్ కాలేదని, రేవంత్ రెడ్డి ప్రతిదాన్ని రాజకీయకోణంలో చూడవద్దని హితవు పలికారు. గర్భిణీ స్త్రీలు సైతం స్పెషల్ కానిస్టేబుల్స్ కోసం రోడ్డు ఎక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో సమస్యలు ఉన్న ప్రతి ఉద్యోగి తెలంగాణ భవన్‌కు రావాలని ఆయన కోరారు.

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**ఖమ్మం,జూలై30ప్రజావినికిడి,** రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం ఇచ్చేవారని.. 60



సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ-శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకు లా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం..

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

### మహిళల పేరిట సంక్షేమ పథకాలు అమలు..

### నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటి,మార్కెట్ యార్డులో మండల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేసిన మంత్రి పొంగులేటి..



**ప్రజావినికిడి,(నేలకొండపల్లి):**
కోటి మంది మహిళలనుకోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, మహిళల పేరిట సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లతో కలిసి బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటారు.

అనంతరం నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణ లో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదల కష్టాలు చూసిన ప్రభుత్వం వారికి భరోసా కల్పించే విధంగా పాలన కొనసాగిస్తున్నదని అన్నారు.ప్రతి రోజు పేదల ముఖంలో చిరునవ్వు ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగుతోందని అన్నారు.ప్రతి ఇంటికి మహిళలు మహాలక్ష్మి లుగా ఎన్ని కష్టాలు వచ్చినా ఇండ్లను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరిట ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. గతంలో దివంగత నేత వైఎస్సార్ హయాంలో లక్ష మంది మహిళలను లక్షాధికారులు చేస్తామనీ మాట ఉండేదని,ప్రస్తుతం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోయిన ఆర్థిక సంవత్సరంలో సున్నా వడ్డీతో 25 వేల కోట్ల రూపాయలు 65 లక్షల మంది మహిళ సంఘాల మహిళలకు అందించామని అన్నారు.గడిచిన 4 నెలల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం సున్నా వడ్డీ క్రింద 855 కోట్లు మహిళా సంఘాలకు విడుదల చేశామని అన్నారు.ప్రతి నియోజక వర్గంలో మహిళ శక్తి సంబరాలు నిర్వహిస్తూ సున్నా వడ్డీ సొమ్ము చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు.మహిళా సంఘాల్లో చేరే వయస్సును కనీస వయస్సు 15 సంవత్సరాలు గరిష్ఠ వయస్సు 65 సంవత్సరాలకు సవరించామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు,పెట్రోల్ బంక్, రైస్ మిల్ వంటి వ్యాపారాలలో అవకాశం కల్పిస్తున్నా మని,రైతులు పండించే ధాన్యం కొనుగోలు బాధ్యతలు కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించా మని మంత్రి తెలిపారు.



గత పాలకులు పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మంత్రి విమర్శించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి పంపిణీ చేశామని అన్నారు.గత పాలకులు 10 ఏళ్ళలో రైతులకు 17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని,సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన పేదలందరికీ దశలవారీగా తప్పనిసరిగా అందించే బాధ్యత తనపై ఉందని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని,మన ఖమ్మం జిల్లాలో 19 వేల 690,పాలేరు నియోజకవర్గంలో 4 వేల 225 నూతనంగా పేదల కుటుంబాలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు.అదే విధంగా ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో 62 వేల కొత్త సభ్యులను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు.రేషన్ కార్డుతో బియ్యం మాత్రమే కాకుండా ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు అవుతాయని అన్నారు.రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే తహసిల్దార్ కార్యాలయం లేదా మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం ప్రతి పథకాన్ని మహిళల పేరిట అమలు చేస్తుందని,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం మహిళలకు అందించడం ద్వారా పేద కుటుంబాలు బాగు పడుతున్నాయని అన్నారు.కొత్త రేషన్ కార్డు వచ్చిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని అన్నారు.భివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా పాలేరు నియోజకవర్గంలో అమలవుతున్నాయని అన్నారు.పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ట్రస్టు ద్వారా మంత్రి సైకిళ్లను పంపిణీ చేశారని తెలిపారు.

నూతన రేషన్ కార్డు లబ్ధిదారులు పేద కుటుంబాలకు నూతనంగా రేషన్ కార్డులు అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం మంత్రి నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.చెరువు మాదారం గ్రామంలో 88.5 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామంలో 15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మంగ్రాజుపల్లి గ్రామంలో మంగ్రాజుపల్లి నుండి కోరట్లగూడెం వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమాల్లో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ ఎర్రయ్య,నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పరంజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధమాన్ కాలేజ్ ఎదుట ఏబీవీపీ ఆందోళన..

### లిక్కర్ స్కామ్ డబ్బులు దాచిన మేనేజ్మెంట్ ఏ ముఖంతో విద్యార్థులకు మోరల్ చెప్తారు.?

### ఇంజినీరింగ్ కాలేజ్ పేరును మార్చాలని ఏబీవీపీ డిమాండ్..

**ప్రజావినికిడి, (శంషాబాద్):జూలై 30,** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారులో ఉన్న వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదుట సోమవారం ఏబీవీపీ కార్యకర్తలు భారీ ఆందోళన చేపట్టారు. లిక్కర్ కుంభకోణానికి సంబంధించిన డబ్బులు ఫార్మ్‌హౌస్‌లో దాచిన విషయం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో కాలేజ్ మేనేజ్మెంట్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కో-కన్వీనర్ కోటిప్రదీప్ మాట్లాడుతూ, విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాల్సిన గురువులే అక్రమ లిక్కర్ స్కామ్ డబ్బులు దాచిన చోటుగా తమ ఫార్మ్‌హౌస్‌లను ఉపయోగించుకుంటే, విద్యార్థులకు ఏ నైతిక బోధన ఇస్తారు. అంటూ మేనేజ్మెంట్‌ను నిలదీశారు.



**"లిక్కర్ స్కాం మాఫియాలో మేనేజ్మెంట్ పాత్ర?"**
కాలేజ్ మేనేజ్మెంట్‌కి చెందిన జితేందర్ రెడ్డి పేరు తెరపైకి రావడం, ఆయన ఫార్మ్‌హౌస్‌లో స్కాంలో వచ్చిన డబ్బులు దాచిన అంశంపై స్పష్టత ఇవ్వాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. మీరు విద్యాప్రమాణాలు నేర్పుతున్నారా,లేక లిక్కర్ వ్యాపారం చేస్తున్నారా?"అంటూ కోటి ప్రదీప్ ప్రశ్నించారు.

**"కాలేజ్ పేరును మార్చాలి" అని డిమాండ్..**
ఇలాంటి మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ పేరును వెంటనే తొలగించాలనే డిమాండ్‌తో "వీ వాంట్ జస్టిస్" నినాదాలతో విద్యార్థులు బోర్డు ఎదుట ఆందోళనకు దిగారు.వారిలో కొందరు రోడ్డును దిగబడి తొలగించేందుకు ప్రయత్నించగా, అక్కడకు చేరుకున్న పోలీసులు విద్యార్థులను అడ్డుకుని నియంత్రించారు.

**తీరు మార్చుకోకపోతే..పెద్ద ఎత్తున పోరాటాలు.**
కాలేజ్ మేనేజ్మెంట్ తీరులో మార్పు రాకపోతే%ా%రాబోయే రోజుల్లో విద్యార్థులతో కలిసి బెద్ద స్థాయిలో ఆందోళనలు చేయనున్నట్టు ఏబీవీపీ హెచ్చరించింది. విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు.

# సిల్ట్ తొలగింపు వాహనాల అనుమతి పొడిగించాలి..

### జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి తెలంగాణ దళిత సిల్ట్ వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ వినతి..

**ప్రజావినికిడి, (హైదరాబాద్):**



తెలంగాణ దళిత సిల్ట్ వెహికిల్స్‌ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ చైర్మన్, నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి రాంచందర్,సభ్యులు గడ్డం నందు,పరమేశ్ మాట్లాడుతూ, జలమండలి కొనసాగుతున్నసిల్ట్ వెహికిల్స్ కు ఒప్పంద సమయం సెప్టెంబర్ నెలతో ముగుస్తుందని,వాటి ఒప్పందాన్ని మళ్లీ పొడిగించాలని వారు కోరారు.అదే విధంగా వాహనాల ఓనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను,పెండింగ్ బిల్స్ చెల్లించాలనే విజ్ఞప్తికి ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సిల్ట్ వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కాప్రాలో ఆగని అక్రమ షెడ్ల నిర్మాణాలు..

### అధికారుల నిర్లక్ష్యంపై నిత్యం విమర్శలు.. నోటీజులు సరే.. కూల్చివేతలు ఎప్పుడు.?







**ప్రజావినికిడి,(కాప్రా):**

కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై స్థానికుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నా,పత్రికల్లో వరుస కథనాలు ప్రచురితమవుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం స్పందించడం లేదని ప్రజలు,ప్రజా సంఘాలు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం అక్రమార్కులకు వరంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. త కొద్ది కాలంగా కాప్రా సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండానే అక్రమంగా షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటిలో కొన్ని వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తుండగా, మరికొన్ని నివాస ప్రాంతాల్లో అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.ఈ అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమవుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం "నోటీసులు ఇచ్చాం" అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప, ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాప్రా కందిగూడ నుంచి యాప్రాల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే యథేచ్ఛగా బారీ షెడ్డు నిర్మాణం కొనసాగుతోంది.ఇక్కడి షెడ్డుపై అధికారులు తగిన చర్యలు తీసుకోవలంటూ ఫిర్యాదు వస్తోన్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంలో అంతర్యమేమిటోనని పలువురు ప్రశ్నిస్తున్నారు. జనవాసాల మధ్య కమర్షియల్ వ్యవహారాలు నడుస్తున్నా కాలనీ నుంచి ఎన్ఓసీ లేకుండానే షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు తమ "వింత లీలలతో" ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షెడ్లను తక్షణమే తొలగించాలని,అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# యండిఆర్ ఫౌండేషన్‌కు మరో అవార్డు.





**ప్రజావినికిడి,(హైదరాబాద్):** హైదరాబాద్ బాచుపల్లి ఎస్ వి యం గ్రాండ్ హోటల్‌లో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గేమ్ చేంజర్ అవార్డు 2025 కార్యక్రమంలో యం డి ఆర్ ఫౌండేషన్ కు గేమ్ చేంజర్ అవార్డు ను ప్రధానం చేశారు గౌరవించారు.ఈ కార్యక్రమంలో యం డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు సుధన్ సంస్థ తరఫున అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు ప్రోత్సాహం కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సహకారంతో ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ఫౌండేషన్ చేపట్టిన ముఖ్యమైన సేవలలో గుర్తు తెలియని మృతదేహాల దహన కార్యక్రమాలు,ఉచిత ఆరోగ్య శిబిరాలు, ఆర్థికంగా బలహీనులైన విద్యార్థులకు విద్యా సహాయం,పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు,అలాగే ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక, నిత్యావసర సరుకులు మానసిక మద్దతు వంటి సేవలు ఉన్నాయి.ఈ అవార్డు మా సేవా కార్యక్రమాల పట్ల సమాజం చూపిన అంగీకారానికి నిదర్శనం.ఇది మా బాధ్యతను మరింత పెంచింది.రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజాపయోగ సేవలతో ముందుకు సాగుతాం.అని అన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని సన్మానించిన వైదేహినగర్ నార్త్ కాలనీ వాసులు..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీ సాయిబాబా గుడి రోడ్డు సీ.సీ.రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు చేయించి,రోడ్డు వేయించిన నేపథ్యంలో కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలోబి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,సుమన్ గౌడ్,అనిల్ చౌదరి,సతీశ్ యాదవ్,సుధాకర్ యాదవ్,కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు కాలనీ కార్యవర్గ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తు ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నిర్మించిన అదనపు అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లచ్చిరెడ్డి,బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,నాయకులు అనిల్ చౌదరి,సుమన్ గౌడ్,సతీష్ గౌడ్, సుధాకర్ యాదవ్ కాలనీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఖున్ ఖమీర్ క్రీడలో నగర విద్యార్థికి స్వర్ణ పతకం






**ప్రజావినికిడి,(హైదరాబాద్):** ఖున్ ఖమీర్ అసోసియేషన్ ఆఫ్ గోవా ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు గోవాలో ఫస్ట్ నేషనల్ ఖున్ ఖమీర్ చాంపియన్ షిప్-2025 పేరిట నిర్వహించిన అండర్-22 కేటగిరీలో హైదరాబాద్ బేగంపేటకు చెందిన ఆశీష్ చంద్ బంగారు పతకాన్ని సాధించారు. ప్రత్యర్థితో జరిగిన పోటీలో తలబడి ఎట్టకేలకు ఆశీష్ చంద్ స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నారు. అదే విధంగా అండర్-14 విభాగంలో జి.కేతన్ కుష్ వెండి పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తల్లిదండ్రుల ప్రోత్సాహం,మాస్టర్ల తర్ఫీదు వల్ల తాము ఈ పతకాలను సాధించామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలను సాధించేందుకు మరింతగా కష్టపడతామని పేర్కొన్నారు.తమను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు,ఖున్ ఖమీర్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్,కోచ్ తీగల శ్రీనివాస్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంచార జాతి బాల కార్మికులను ఓపెన్ టెన్త్ లో చేర్పించిన జగిత్యాల జిల్లా లేబర్ కమిషనర్ కోల ప్రసాద్



**ప్రజావినికిడి,(జగిత్యాల):జులై 30** నాడు తెలంగాణ సంచారజాతి మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత ఎల్లమ్మ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని పోచమ్మలోల్ల గల్లీలోని ధ్యానమైన శ్యామ్ రావుల సమ్మయ్య పిల్లలు ఇబ్రహీంపట్నంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల నుండి బడి మానేసి వారి తండ్రుల వెంట షికారికి పోయి కొన్నిసార్లు ఊరు తిరిగి అడుక్కోవడం చేస్తున్నారు.ఈ పిల్లలను ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్ఎస్ ఇబ్రహీంపట్నం ఇన్చార్జి హెచ్ఎం చిన్నయ్య కోట అనిత పిల్లలకు విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన ముఖ్యంగా పదవ తరగతి సర్టిఫికెట్ డ్రైవింగ్ లైసెన్స్ కొరకు ఇంకా ముఖ్యమైన పనుల కొరకు ఉపయోగంఉంటుందని తల్లిదండ్రులకు చాలా రోజుల నుండి వివరించగా బుధవారం రోజు జగిత్యాల జిల్లా లేబర్ కమిషనర్ కోలా ప్రసాద్ సహకారంతో మెట్పల్లి మండల్ బండలింగాపూర్ లో ఉన్న జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల జితేందర్ హెచ్ఎం సహకారంతో ఓపెన్ టెన్త్ లో ధ్యానమైన శ్యామ్ రావుల సమ్మయ్యను చేర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు ఆర్ మారిందా మండల నాయకులు డి బొర్రయ్య ఆర్ ఎర్రన్న డి లక్ష్మి ఆరు చిన్న పోశయ్య ఆర్ గంగులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరిచింది ఎవ్వరు..



**ప్రజావినికిడి,(నారాయణఖేడ్):** నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి నియోజకవర్గానికి గెలిచి రెండు సంవత్సరాలు కావస్తున్న ఒక సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని తీసుకువచ్చి మేము ఏదో గొప్పగా చేశామని సంకలు గుద్దుకుంటున్నారే గొప్పలు చెప్పుకుంటున్నారు..

ప్రజలారా ఒకసారి గమనించండి నారాయణఖేడ్ని ఎన్ని రోజులు వెనుకబాటుకు గురిచేసింది ఈ కాంగ్రెస్ పార్టీ ఈ నాయకులే..

కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యేగా భూపాల్ రెడ్డి గెలిచిన తర్వాత నారాయణఖేడ్ నియోజకవర్గం రూపురేఖలే మార్చేశారు..

భూపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మన నియోజకవర్గానికి నూతనంగా తీసుకువచ్చిన అభివృద్ధి పనులు..

1.ఆర్డిఓ కార్యాలయం ఏర్పాటు చేశారు.
2. డి.ఎస్.పి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.
3.నారాయణఖేడ్ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడం.
4.నూతనంగా సిర్గాపూర్,నాగల్ గిద్ద, నిజాంపేట్ మూడు మండలాలను ఏర్పాటు చేయడం.
5.నూతనంగా కల్హేర్, నాగల్ గిద్ద రెండు పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడం.
6.నారాయణఖేడ్ పట్టణాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం.
7 దాని అభివృద్ధికి 20 కోట్ల రూపాయలను తీసుకువచ్చారు.
8.నూతనంగా డిసి సి బి భవనాన్ని మంజూరు చేసి నిర్మింప చేశారు.
9.నూతనంగా గ్రంథాలయం భవనాన్ని నిర్మింప చేశారు.
10.30 పడగల ఆసుపత్రులు రెండు నిర్మించారు.
11.50 పడకల మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిని నిర్మించారు.
12.యూత్ ట్రైనింగ్ సెంటర్ ను నిర్మించారు.
13.100 కోట్లతో 8 నూతన చెరువులను మంజూరు చేయించారు.
14.బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నారాయణఖేడ్ నియోజకవర్గ రైతుల కోసం మాజీ ఎమ్మెల్యే సాంక్షన్ చేయించారు.
15.150 కిలోమీటర్ల సింగిల్ లైన్ రోడ్ నుండి డబ్బులు లైన్ రోడ్డు మార్చడానికి 200 కోట్ల రూపాయలను సాంక్షన్ చేయించారు.
16.25 హై లెవెల్ బ్రిడ్జిల కొరకు 630 కోట్ల రూపాయలను సాంక్షన్ చేయించారు.
17.నారాయణఖేడ్లో మార్కెట్ యార్డ్ మరియు మినీ మార్కెట్ యార్డు నిర్మించారు.
18.అలాగే నియోజకవర్గంలో ఐదు మార్కెట్ గోదాంలను నిర్మించారు.
19.సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఏర్పాటు చేశారు.
20.15 నూతన సబ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు.
21.ఎన్ హెచ్ 161 సంగారెడ్డి నుండి నాందేడ్ వరకు హైవే రోడ్డు ను సాంక్షన్ చేయించారు.
22. ఎన్ హెచ్ 161%దీ% నిజాంపేట్ నుండి బీదర్ వరకు హైవే రోడ్ ను సాంక్షన్ చేయించారు.
23. 132%ఖు౦% సబ్ స్టేషన్ ను మంజూరు చేసి స్థలాన్ని కూడా గుర్తించి పెట్టారు.

ఈ సబ్ స్టేషన్ నిర్మించడానికి చేతకాని ఈ ప్రభుత్వం కొత్తగా సబ్స్టేషన్ల కొరకు స్థలాన్ని పరిశీలించడం విడ్డూరంగా ఉంది.

చిత్తశుద్ధి ఉంటే ఈ సబ్ స్టేషన్ ని నిర్మింప చేసి తరువాత ఆలోచించండి అని నియోజకవర్గం ప్రజలు అడుగుతున్నారు.

అలాగే నారాయణఖేడ్ లో కాశీనాథ్ మందిర్ యొక్క భూములు రామ మందిరం యొక్క భూములు అక్రమార్కుల చేతిలో కబ్జాలకు గురి అయిన భూములను ఆలయానికి ఇప్పించి ఆయనలోని దైవభక్తిని చాటుకొని ఆలయాల అభివృద్ధి కొరకు కృషిచేశారు.

నియోజకవర్గ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి అభివృద్ధి ఫలాలను అందించింది ఎవరు దొంగ హామీలతో గద్దెనెక్కి గొప్పలు చెప్పుకుంటున్నది ఎవరు ఆలోచించండి.

# ఆశయాలు ఆకాశంలో.. ఆచరణ పాతాళంలో...

**శంఖుస్థాపనకే పరిమితమైన షాద్ నగర్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్..**
**పనులపై కమిట్మెంట్ లేని కాంగ్రెస్ ప్రభుత్వం.. -స్కూల్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని బిజెపి డిమాండ్..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత అట్టహాసంగా శంకుస్థాపన చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు "ఎల్లయ్య గొంగడి ఏసినకాడనే ఉందన్నట్లు"గా తయారైందని బిజెపి నాయకులు అన్నారు. సీఎం శంకుస్థాపన చేసిన స్కూల్ స్థలాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆలోచనలు,ఆశయాలు ఆకాశాన్ని తాకుతుంటే, ఆచరణ పాతాళంలోకి వెళ్లిందని విమర్శించారు.స్కూల్ నిర్మాణ పనులపై ఏమాత్రం కమిట్మెంట్ లేని కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పూజ చేసిన శంఖువును కూడా భూమిలో మూసి పెట్టక గాలికి వదిలేసిందని అన్నారు.సుమారు ఏడాది కాలం పూర్తి కావస్తున్న పనులలో ఎలాంటి పురోగతి లేకపోవడం అసలు పాఠశాల నిర్మాణం ప్రారంభం అవుతుందా అనే ప్రశ్న ప్రజల్లో ఉత్పన్నమవుతుందని అన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి ప్రజా ప్రతినిధులు ప్రజలకు తమ పనుల ద్వారానే సమాధానం ఇవ్వాలని సూచించారు.పాఠశాల శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించిన వారిలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య గౌడ్,బోయ శంకర్,సీనియర్ నాయకులు బలవంత్ రెడ్డి,శివారెడ్డి,బోయ అశోక్,మరాటి సురేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనలో అందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు

## మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**ప్రజావినికిడి,(కేశంపేట):**అందరి ఆశీస్సులతో 15 నెలల కాంగ్రెస్ పాలనలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టినట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.బుధవారం కేశంపేట మండల పరిధిలోని వేములనర్వ,పుట్టోని గూడ,తులవానిగడ్డ, కొత్తపేట,సుందరాపురం,కేశంపేట గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా తూలవానిగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,గతంలో రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన నేతలు రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేస్తామని గొప్పగా చెప్పి ఎక్కడి పనులు అక్కడే వదిలేసి పోయారని ఆయన ఎద్దేవా చేశారు.ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలమవడంతో పాటు ప్రజలకు నరకం చూపించిన నేతలు బిఆర్ఎస్ వాళ్ళ అన్నారు.ప్రజల ఆశీస్సులతో అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు.గత పది సంవత్సరాలు పరిపాలించిన నాటి ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కట్టించిన పాపాన పోలేదని, మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో పరిపాలించిన నేతలు ప్రజల బాగోగులు మరచి కుటుంబ ఆస్తులు భూములు పెంచుకోవడానికి పరిమితమయ్యారని మండిపడ్డారు.గత ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పాటు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత వారి సంక్షేమానికి డ్వాక్ర బిల్డింగులతో పాటు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం నాటి ఇందిరాగాంధీ స్ఫూర్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.గతంలో పరిపాలించిన నేతలు మహిళలకు ఏమి చేశారో ఇప్పుడు పరిపాలిస్తున్న ప్రభుత్వం మధ్య తేడా గమనించాలని తెలిపారు.టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించి అప్పుల కుప్పగా మార్చిందన్నారు. గతంలో పరిపాలించిన ఎమ్మెల్యే ఇప్పుడు పరిపాలిస్తున్న ఎమ్మెల్యే మధ్య తేడాను ప్రజలు గమనించాలన్నారు. కొందరు బిఆర్ఎస్ నేతలు కాలేశ్వరం ప్రాజెక్టు,మద్యం కుంభకోణాలలో ఇరుక్కుని రాష్ట్ర ముఖ్యమంత్రిని దూషించడం మానుకోవాలన్నారు. గతంలో మండలాన్ని పరిపాలించిన నాయకులు ఆక్రమాలకు పాల్పడితే,నేడు పార్టీలకతీతంగా పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని నాయకులందరూ కలిసికట్టుగా ఉండి సంక్షేమ అభివృద్ధి పథకాలు చేసుకోవాలని తెలిపారు.అనంతరం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో కిష్టయ్య, తహసిల్దార్ ఆజాం అలీ,మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్,భాస్కర్ నాయకులు శ్రీధర్ రెడ్డి,సురేష్ రెడ్డి,అనసూయమ్మ,గిరి యాదవ్,కరుణాకర్ రెడ్డి,నిర్దవెల్లి అమేర్, విజేందర్ రెడ్డి,రావుల పెంటయ్య,శ్రీనాథ్,కోడూరు రాములు,యారం భాస్కర్ రెడ్డి,తైద పర్వతాలు,సమీర్,వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న 'పుష్పరాజ్'లు..!



**ఇష్టం వచ్చినట్లు చెట్లు నరికి వ్యాపారం..**
**అడ్డుకున్న వారిపై బరితెగింపు మాటలు..**
**కేసులు పెడతాను అంటూ బెదిరింపులు..**
**ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు..**
**బుచ్చిగూడ పరిధిలో ఘటన..**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ నియోజవర్గ పరిధిలో రోజురోజుకు అక్రమంగా చెట్లను నరికి వ్యాపారం చేసుకునే వారు పెట్రేగి పోతున్నారు.పుష్ప సినిమాను తలపించే మాదిరిగా ప్రశ్నించిన వారిపై దౌర్జన్యం చేస్తూ.. భయభ్రాంతులకు గురి చేయడం వారికి అలవాటుగా మారింది. ఇటీవలే కొందుర్గు మండలం శ్రీరంగాపూర్ గ్రామం వద్ద అక్రమంగా చెట్లు నరికిన సంఘటన మరవకముందే బుధవారం ఫరూఖ్ నగర్ మండలం బుచ్చిగూడా గ్రామ శివారులో పెద్ద ఎత్తున చెట్లను కొట్టి తరలించే ప్రయత్నం చేస్తుండగా గ్రామస్తులు వారిని అడ్డుకొని ప్రశ్నించారు. గతంలో పలుమార్లు కలప తరలింపుకు ప్రయత్నిస్తున్నట్టు తెలియగా పక్క రైతులు అడ్డుకున్నారు. బుధవారం గ్రామ శివారులో చెట్లను నరికి రెండు లారీల్లో లోడింగ్ చేస్తున్న సమయంలో పక్క పొలానికి చెందిన రైతు వెంకట్ రెడ్డి తన వ్యవసాయం పొలం వద్దకు వెళ్లే క్రమంలో దారికి అడ్డంగా వాహనాలు నిలపడంతో వారిని ఇదేంటని ప్రశ్నించాడు. మీకు చెట్లను కొట్టే అనుమతి ఎవరిచ్చారని అటవీశాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు.ఈ నేపథ్యంలో సదరు కలపను తరలించడానికి వచ్చిన వ్యాపారి రైతుతో అమర్యాదగా మాట్లాడమే కాక కేసులు పెడతానని అల్టిమేటం జారీ చేయడం విడ్డూరకరమైన విషయం.అక్రమ కలప రవానా చేస్తున్నవారు ఇబ్రహీంపట్నం,జెపి దర్గాకు చెందిన వారిగా స్థానికులు తెలుపుతున్నారు. ఫారెస్ట్ అధికారుల నిఘ వైఫల్యం కారణంగానే కలపను తరలించకపోతున్న పుష్ప రాజ్ ల ఆకృత్యాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ వ్యాపారుల పరిస్థితిని చూసి అవాక్కయిన రైతు స్థానిక మీడియాతో పాటు అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సంఘటన స్థలానికి చేరుకున్నట్లు తెలుస్తుంది.అసలు నిత్యం ఈ రకంగా కలప రవాణా చేస్తున్న వ్యాపారులు ఎవరు..? ఎవరి అండ చూసుకొని వీరు ఇష్టారాజ్యంగా అనుమతులు లేకుండా పచ్చని చెట్లను నరుకుతూ పోతున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# సంచార జాతి పెద్దమ్మ వాళ్ళకు తప్పకుండా ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేస్తానని

## నందిపేట్ మండల్ ఎంపీడీవో బి.శ్రీనివాస్



**ప్రజావినికిడి,(కౌలిపూర్):** తెలంగాణ సంచార జాతుల మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత ఎల్లమ్మ ఆధ్వర్యంలో కౌలిపూర్ నందిపేట్ మండలం నిజామాబాదు జిల్లాలలోని పోచమ్మల పెద్దమ్మలవాండ్ల ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనగా ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని ఇందిరమ్మ ఇల్లుల రుణం ఎలాంటి కండిషన్స్ లేకుండా సెంచర జాతి అయిన కౌలిపూర్ పోచమ్మల పెద్దమ్మలవాన్ల మంజూరు చేయాలని నందిపేట్ మండలం ఎంపీడీవో పి శ్రీనివాస్ కువినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఎంపీడీవో పి.శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి మా ప్రజలకు తప్పకుండా ఇల్లులు సాంక్షన్ అయ్యే విధంగా తనవంతు కృషి చేస్తానని వివరించారు కచ్చితంగా సంచారం చేయకుండా పిల్లలు విద్య అభ్యసించే విధంగా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని మరియు 100 రోజుల పని కొరకు పేర్లను నమోదు చేసుకోవాలని అవగాహన చేశారు. కౌలీపూర్ పెద్దమనిషి కోట నర్సింలు కోట పెద్ద ఎల్లప్ప కే.దుర్గా డి. మారెమ్మ కే సాయమ్మ డి.లక్ష్మి డి.గంగమని డిబాయమ్మ డి మారెమ్మ పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమి కాపాడండి..

## ఫరూక్ నగర్ డిప్యూటీ ఎమ్మార్వో ఆనంద్ సింగ్ కు వినతి పత్రం అందజేసిన గిరిజన సంఘాల నేతలు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**గుండ్లకుంట రెవెన్యూ శివారులో ప్రభుత్వం కేటాయించిన "బంజార భవన్" భూమిని ఆక్రమణ నుండి కాపాడి హద్దు బందులు చూపించాలని కోరుతూ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఫరూక్ నగర్ మండల డిప్యూటీ ఎమ్మార్వో ఆనంద్ సింగ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎల్ ఎస్ పి ఎస్ రాష్ట్ర నాయకులు మంగులాల్ నాయక్ గిరిజన ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ శీను నాయక్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బాలు నాయక్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు శ్రీను నాయక్ తదితరులు మాట్లాడుతూ, షాద్ నగర్ నియోజకవర్గంలోనీ ఫరూక్ నగర్ మండల పరిధిలోని గుండ్లకుంట గ్రామ రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 12/P ఒక ఎకరా ప్రభుత్వ భూమిని తేదీ 03-8- 2023 జీవో నెంబర్ NIT NO SE/TW/176/2023-24 ద్వారా బంజారా భవన్ నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించడంతోపాటు నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయలు అంచనా వేసి కేటాయించడం జరిగిందని అట్టి భూమిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా కబ్జా చేయడం జరిగిందని కావున బంజారా భవన్ భూమిని కబ్జానుంచి కాపాడి బంజారా భవన్ నిర్మాణం కోసం హద్దు బందులు చూపించాలని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కోరుతున్నామని వారు అన్నారు.లేని పక్షంలో గిరిజనులందుని ఏకం చేసి కబ్జా చేసిన భూమిని తిరిగి తీసుకునే విధంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు.

# అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూ.5 లక్షలు

**వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్**

**వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ,వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే నెల 15వ తేదీలోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికను వెంటనే చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.అంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వమే లబ్ధిదారులకు 5 లక్షల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నాకూడా వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇసుక, చెల్లింపులు, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.శ్రావణ మాసం మొదలైన నేపథ్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఫిర్యాదులు, సందేహాలు,సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్యాలయంలో త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేస్తామని తెలపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం శాసనసభ్యులను భాగస్వామ్యం చేసి ప్రతి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం నాడు వరంగల్ నగర అభివృద్ధిపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ విమానాశ్రయం,మెగా టెక్స్టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్‌రింగ్ రోడ్డు,రైల్వే తదితర అంశాలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్ని సంకల్పంతో పనిచేస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డి.పి.ఆర్.టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు.

వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు.భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని రెండు రోజుల క్రితం 205 కోట్ల రూపాయిలను విడుదల చేయడం జరిగిందని ఈ భూ సేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి అక్కడ రాజీవ్ గాంధీ టౌన్ షిప్‌లో ఆర్ %డ% ఆర్ ప్యాకేజీ కింద 1398 మంది లబ్ధిదారులను గుర్తించి 863 ప్లాట్లు కేటాయించడం జరిగిందని తెలపారు. ఈ కాలనీకి సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు నాటికి మౌలికసదుపాయాల కల్పన పూర్తికావాలని ఆదేశించారు.అలాగే వెటర్నరీ హాస్పిటల్, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయితీ కార్యాలయ భవనం నిర్మించాలని,మెగా టెక్స్టైల్ పార్క్‌లో స్థానిక యువతకు ఉపాధి,ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

రూ. 4170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని
పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని సూచించారు.

భద్రకాళి ఆలయ మాడవీధులతోపాటు కళ్యాణ మండపం, పూజారి నివాసం, విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు తానే స్వయంగా వస్తానని చెప్పారు.రోప్‌వే, గ్లాస్‌బ్రిడ్జి తో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తిచేయాలన్నారు. భద్రకాళి చెరువు ప్రాంతంలో ఇంతవరకు 3.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించామని,2.06 కోట్ల రూపాయిల మట్టిని విక్రయించామని అధికారులు తెలిపారు. ఈ వర్షాకాలం పూర్తయిన వెంటనే ఈ చెరువు మట్టిని తరలించాలని మంత్రి సూచించారు. ఆలయంలో యంత్రాల సాయంతో భోజన తయారీ కార్యక్రమాన్ని చేపడతామని దీనికి తగ్గట్టుగా నిర్మాణాలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనకు అనుగుణంగా వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియానికి అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు.హాస్టల్ లో విధ్యార్థులకు, హాస్పిటల్ లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడడానికి మండలానికి సంబంధించిన ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని తెలిపారు.ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయిక్, శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.నాగరాజు,గండ్ర సత్యనారాయణ, నాయని రాజేందర్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బస్వరాజు సారయ్య, శ్రీ అంజిరెడ్డి, శ్రీ బండ ప్రకాష్,వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి వివిధ శాఖలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు,ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.



# జిహెచ్ఎంసి కార్మికులకు పిపిటి కిట్లను పంపిణీ చేసిన కార్పొరేటర్ చింతల అరుణ..



**ప్రజావినికిడి,(నాగోల్):**బుధవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ నివాసంలో జిహెచ్ఎంసి కార్మికులకు పిపిటి కిట్లను పంపిణీ చేసిన నాకు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఈ కార్యక్రమంలో ఏ ఈ రవీందర్ రెడ్డి అలాగే సూపర్వైజర్ జనార్ధన్ జిహెచ్ఎంసి అధికారులు కార్మికులు పాల్గొన్నారు.

# నాగోల్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు తీసుకున్న ఇన్స్పెక్టర్ మొహమ్మద్ మక్బూల్ జాని..







**ప్రజావినికిడి,(నాగోల్): జులై 30,**
బుధవారం రోజు మొహమ్మద్ మక్బూల్ జానిపోలీస్ ఇన్స్పెక్టర్, నాగోల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించారు.

# అగ్రస్థానంలో అభిషేక్ శర్మ

## ఐసీసీ టీ20, టెస్టు ర్యాంకింగ్స్ విడుదల





ద
అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమ్ ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ అగ్రస్థానంలో నిలిచాడు. ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ (814)ని వెనక్కినెట్టి ఒక స్థానం మెరుగుపర్చుకుని అభిషేక్ (829) టాప్‌లోకి దూసుకొచ్చాడు. గత ఏడాది టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న ట్రావిస్ హెడ్, ఇటీవల విండీస్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో అతను ఒక స్థానం దిగజారి రెండో స్థానానికి పడిపోయాడు.కాగా, ఐసీసీ బుధవారం టెస్టు, టీ-20 2025 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో టీమ్ ఇండియా ప్లేయర్లు అదరగొట్టారు. టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా టెస్ట్ ఫార్మాట్‌లో ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్‌కు చెందిన మెహిదీ హసన్ మిరాజ్ 305 పాయింట్లతో రెండో ప్లేస్‌లో ఉన్నాడు. అతడి కంటే 117 ఎక్కువ రేటింగ్ పాయింట్లు సాధించి 422 పాయింట్లతో జడ్డూ ఫస్ట్‌లో నిలిచాడు. మూడో స్థానంలో బెన్ స్టోక్స్, నాలుగో ప్లేస్ ముల్డార్, ఐదో స్థానంలో ప్యాట్ కమిన్స్ ఉన్నారు. మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో తన కెరీర్‌లో తొలి అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేసిన వాషింగ్టన్ సుందర్, ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 8 స్థానాలు ఎగబాకి 14వ స్థానంలో ఉన్నాడు. ఈ అద్భుత ప్రదర్శనతో సుందర్ అందరి దృష్టిని ఆకర్షించాడు.ఇక, టెస్టు ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్‌ను నిలబెట్టుకున్నాడు. టీమ్ ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో నిలిచాడు. యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు దిగజారి ఎనిమిదో ర్యాంక్‌లో ఉన్నాడు. గిల్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి పదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. కివీస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, ఇంగ్లాండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్, ఆసీస్ స్టార్ స్టీవ్ స్మిత్, దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుజా టాప్-5లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమ్ ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్‌లో కొనసాగుతున్నాడు. భారత పేస్ సంచలనం బుమ్రా 898 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రబాడ, కమిన్స్, హాజిల్ వుడ్, అలీ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రవీంద్ర జడేజా ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 14వ ప్లేస్‌లో నిలిచాడు.టీమ్ ఇండియా ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ 829 రేటింగ్ పాయింట్లతో ఒక స్థానం ఎగబాకి టాప్‌లో ఉన్నాడు. ఆసీస్ బ్యాటర్ హెడ్ 814 పాయింట్లతో ఒక స్థానం దిగబాకి రెండో స్థానంలో నిలిచాడు. తిలక్ వర్మ (3), సూర్యకుమార్ యాదవ్ (6) టాప్-10 లో చోటు దక్కించుతున్నారు. యశస్వీ జైస్వాల్ 2 స్థానాలు దిగబాకి పదకొండో ప్లేస్‌లో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో కివీస్‌కు చెందిన జాకబ్ డఫ్ఫీ టాప్‌లో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి (3), రవి బిష్ణోయ్ (7) స్థానంలో నిలిచారు. టాప్-10లో వీరిద్దరూ టీమ్ ఇండియా బౌలర్లు మాత్రమే చోటు దక్కించుకున్నారు.



## భారత్‌కు కఠిన డ్రా

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది ఆస్ట్రేలియాలో జరిగే మహిళల ఫుట్‌బాల్ ఆసియాకప్‌లో భారత జట్టుకు కఠిన డ్రా ఎదురైంది. 12 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో భారత్ గ్రూప్ 'సి'లో తలపడనుంది. అయితే ఇందులో తమకంటే మెరుగైన ర్యాంకింగ్స్‌లో ఉన్న జపాన్, చైనీస్ తైపీ, వియత్నాం జట్లు కూడా చోటు దక్కించుకున్నాయి. మార్చి ఒకటి నుంచి 21 వరకు ఈ ఆసియాకప్ జరుగుతుంది. ఇందులో సెమీసకు చేరిన నాలుగు జట్లు నేరుగా 2027 ఫిఫా మహిళల వరల్డ్‌కపనకు అర్హత సాధిస్తాయి.

# నేడు భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య కీలక టెస్టు

## భారత జట్టు నెగ్గితే సిరీస్ 2-2తో డ్రా  శార్దూల్ ఠాకూర్‌కు మొండిచేయి!?

కుల్దీప్ యాదవ్ తుది జట్టులో చేరే వకాశం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ భారత్ ఓడిపోకూడదంటే నిర్ణయాత్మక చివరి టెస్టులో నెగ్గాల్సి ఉంటుంది. ఓవల్ టెస్టులో భారత జట్టు నెగ్గితే సిరీస్ 2-2తో డ్రా అవుతుంది. లేకపోతే సచిన్ టెండూల్కర్ - అండర్సన్ ట్రోఫీని భారత్ కోల్పోక తప్పదు. భారత క్రికెట్ జట్టు 5వ టెస్ట్ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. టెస్ట్ సిరీస్‌లో చివరి టెస్ట్ లండన్‌లోని ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతుంది. చివరి టెస్టులో భారత జట్టులో ప్లేయింగ్ 11లో చాలా మార్పులు ఉండవచ్చు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో మరో బౌలర్ ఆడతాడని మాజీ క్రికెటర్ వసీం జాఫర్ భావిస్తున్నాడు. ఇంగ్లాండ్ తో జరగనున్న 5వ టెస్టుకు వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11 టీమ్‌ను ప్రకటించాడు. మాజీ క్రికెటర్ వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో అన్షుల్ కంబోజ్‌కు ఛాన్స్ ఇవ్వలేదు. నాల్గవ టెస్ట్‌లో ఆ పేసర్‌కు అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. చివరి జట్టులో అర్ష్‌దీప్ సింగ్‌ను చేర్చాడు. అర్షదీప్ కనుక తుది జట్టులో అవకాశం దక్కించుకుంటే



అతడి టెస్ట్ అరంగేట్రం అవుతుంది. ఇదే సిరీస్ లో ఇదివరకే సాయి సుదర్శన్, ఆకాష్ దీప్, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేశారు. సాయి సుదర్శన్‌కు జాఫర్ తన లిస్టులో నమ్మకంతో అవకాశం ఇచ్చాడు. అతను నాల్గవ టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవకుండానే మొదటి ఓవర్‌లో డకౌట్ అయ్యాడు. సిరీస్ లో అరంగేట్రం మ్యాచ్ లోనూ తొలి ఇన్నింగ్స్ డకౌట్ తో మొదలుపెట్టాడు సాయి సుదర్శన్.  వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం ఇవ్వలేదు. అవకాశం వచ్చినా శార్దూల్ ఠాకూర్ ప్రదర్శన కూడా అంత బాగోలేదు. అతను ఈ సిరీస్‌లో ఆడిన 2 టెస్ట్‌లలో కేవలం 2 వికెట్లు మాత్రమే తీశాడు. మొదటి టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్ లో అతను 3 ఇన్నింగ్స్‌లలో కేవలం 46 పరుగులు మాత్రమే చేశాడు.ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో భారత జట్టు ఇప్పటివరకూ 15 టెస్ట్‌లు ఆడింది. వీటిలో ఇండియా కేవలం 2 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగా, ఇంగ్లాండ్ 5 మ్యాచ్‌లలో ఓడించింది. 1 మ్యాచ్‌లో భారత్ ఈ వేదికలో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. అయితే భారత్ ఇక్కడ ఏకంగా 9 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఇంగ్లాండ్ గడ్డ మీద భారత్ విజయాలు అంత తేలిక కాదని ఏ వేదిక గణాంకాలు చూసినా అదే చెబుతున్నాయి.


వసీం జాఫర్ ఎంచుకున్న టీమ్ ఇండియా ప్లేయింగ్ 11

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్.

# వైదొలిగిన భారత్..

## ప్రపంచ ఛాంపియన్స్ లెజెండ్స్ ఫైనల్‌కు పాకిస్థాన్

(%ఔజూ% 2025) టోర్నీ నుంచి భారత జట్టు వైదొలిగింది. పాకిస్థాన్‌లో సెమీ-ఫైనల్ ఆడేందుకు భారత జట్టు నిరాకరించింది. దీంతో టోర్నీ నుంచి భారత జట్టు వైదొలగగా, పాకిస్థాన్ ఫైనల్‌కు చేరుకుంది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఈ నెల 31వ తేదీన భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య సెమీ-ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఇటీవల ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ మ్యాచ్ ఆడేందుకు భారత్ నిరాకరించింది ఈ నిర్ణయంతో ఈ టోర్నీ నుంచి భారత్ అధికారికంగా నిష్క్రమించినట్లైంది. దీంతో పాకిస్థాన్ జట్టు నేరుగా ఫైనల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. లీగ్ దశలో కూడా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దయింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. సెమీస్‌లో భారత్ ఆడకూడదని నిర్ణయించుకుంది కాబట్టి పాకిస్థాన్‌కు మార్గం సుగమం అయింది. యువరాజ్ సింగ్ నాయకత్వంలోని భారత జట్టు తన చివరి లీగ్ మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను ఓడించి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచి సెమీస్‌కు అర్హత




సాధించింది. దీంతో తొలి స్థానంలో ఉన్న పాకిస్థాన్‌తో సెమీ-ఫైనల్ మ్యాచ్ ఆడాల్సి వచ్చింది.

మరో సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు తలపడబోతున్నాయి. ఆ మ్యాచ్‌లో గెలిచే జట్టు ఆగస్ట్ రెండో తేదీన ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడబోతోంది. కాగా, పాకిస్థాన్‌తో భారత జట్టు సెమీస్ మ్యాచ్ ఆడుతుందని మొదట్లో వార్తలు వచ్చాయి. అయితే భారత్-పాక్ మ్యాచ్ స్పాన్సర్‌షిప్ నుంచి వైదొలుగుతున్నట్టు ఈజ్ మై ట్రిప్ వ్యవస్థాపకుడు నిషాంత్ పిట్టి సోషల్ మీడియా ద్వారా ప్రకటించాడు. క్రికెట్, టెర్రరిజం కలిసి ప్రయాణించలేవని కామెంట్ చేశారు. తాజాగా పాక్‌తో ఆడకూడదని భారత ఆటగాళ్లు నిర్ణయించుకున్నారు.



## కేకేఆర్ కోచ్‌కు ఉద్వాసన

న్యూఢిల్లీ: చీఫ్ కోచ్ చంద్రకాంత్ పండిట్‌కు ఐపీఎల్ టీమ్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఉద్వాసన పలికింది. ఈ ఏడాది ఐపీఎల్‌లో పేలవ ప్రదర్శన నేపథ్యంలో సహాయ సిబ్బందిని ప్రక్షాళన చేయాలని కోల్‌కతా యాజమాన్యం నిర్ణయించింది. 2024లో పండిట్ హయాంలో కేకేఆర్ దశాబ్దం తర్వాత ఐపీఎల్ టైటిల్ గెలిచింది. కానీ, ఆ తర్వాతి సీజన్‌లో ఘోర ప్రదర్శనతో కేవలం ఐదు విజయాలతో ఎనిమిదో స్థానంలో నిలిచింది. మెకల్లమ్ స్థానంలో 2022లో కేకేఆర్ కోచ్‌గా చంద్రకాంత్ బాధ్యతలు చేపట్టాడు. పండిట్ కఠిన వ్యవహారశైలి కారణంగా కొందరు విదేశీ ప్లేయర్లు అసహనం వ్యక్తం చేశారు.

# అందమైన చీర కట్టులో 50 ఏళ్ల సోనాలి



ఇండస్ట్రీకి ఎంతో మంది హీరోయిన్స్ వస్తుంటారు.. పోతుంటారు. కానీ కొద్ది మంది హీరోయిన్స్ మాత్రమే ఎప్పటికీ గుర్తుండి పోతారు. కొందరు హీరోయిన్స్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు మూడు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటికీ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉంటారు. వారిలో సోనాలి బింద్రే ఒకరు అనడంలో సందేహం లేదు. ఈమె మధ్యలో సినిమాలను మానేసినా కూడా జనాలు ఈమెను మర్చి పోలేదు. ఈమె గురించిన వార్తలు ఎప్పుడూ వస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా సోనాలి క్యాన్సర్‌తో పోరాటం చేసి గెలిచి నిలిచింది. దాంతో ఆమెను ఎంతో మంది ఆదర్శంగా తీసుకుని ఆరాధిస్తూ ఉంటారు, వయసు మీద పడ్డా కూడా క్యాన్సర్‌తో పోరాటం చేసి, తిరిగి సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన అరుదైన స్టార్ అంటూ ఈమె గురించి ఆమె సన్నిహితులు, అభిమానులు చెబుతూ ఉంటారు. సోనాలి బింద్రే అందమైన ఫోటో షూట్ అందమైన సోనాలి బింద్రే ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. సాధారణంగా హీరోయిన్స్ సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేయడం కామన్‌గా చూస్తూ ఉంటాం. యంగ్ హీరోయిన్స్ స్కిన్ షో చేస్తే, నడుము అందం చూపిస్తే ఖచ్చితంగా వైరల్ అవుతాయి. యంగ్ హీరోయిన్స్ చీర కట్టి నడుము అందం చూపించి, నాభి అందాలను చూపిస్తే నెటిజన్స్ ఆ ఫోటోలను తెగ వైరల్ చేయడం మనం చూస్తూ ఉంటాం. సీనియర్ హీరోయిన్స్ అలా స్కిన్ షో చేస్తే ఎబెట్టుగా ఉంటుంది. అలా చూపించినా కూడా చూసేందుకు ఆసక్తి చూపించరు. వారి వయసు తగ్గట్లుగా, వారి అందాన్ని చూపించినప్పుడు మాత్రమే ఆ ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. 50 ఏళ్ల వయసులోనూ అదే అందం సోనాలి బింద్రే ఆ విషయంలో చాలా జాగ్రత్తగా ఉన్నట్టు అనిపిస్తూ ఉంటారు. 50 ఏళ్ల సోనాలి బింద్రే రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తారు, ఎప్పటికప్పుడు ఆ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. శృతి మించకుండా అందమైన ఫోటోలను, అందంగా కనిపిస్తూ సోనాలి షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి సోనాలి బింద్రే తన చీర కట్టు ఫోటోలతో సర్ ప్రైజ్ చేసింది. పింక్ చీర కట్టులో సోనాలి అందమైన ఫోటోలను షేర్ చేశారు. 50 ఏళ్ల వయసులోనూ సోనాలి చాలా అందంగా ఉన్నారు అంటూ అభిమానులతో పాటు అంతా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ సీనియర్ హీరోలకు జోడీగా హీరోయిన్‌గా నటించేంత అందం సోనాలి సొంతం అనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు

# రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త చిత్రం.. స్పెషల్ పోస్టర్ విడుదల



కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టితో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకు అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియాలో తెలుపుతూ.. “అన్ని తిరుగుబాటులకు యుద్ధరంగమే ఆధారం కాదు. కొన్ని విధిచేత ఎంపిక చేయబడతాయి, ఇది ఒక తిరుగుబాటుదారుని కథ” అంటూ ఒక స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తుండగా, ఫార్చ్యూన్ 4 సినిమాస్ శ్రీకర స్టూడియోస్ ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. కాగా, రిషబ్ శెట్టి 'కాంతార' మూవీతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆయన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తో కలిసి పనిచేయడం, అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహించడం ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి.

# విజయ్ దేవరకొండ.. కింగ్‌డమ్ నేడు విడుదల



విజయ్ దేవరకొండకు చాలా రోజుల తర్వాత మంచి ఛాన్స్ దొరికింది. పైగా ఈ సారి తన వెనక మంచి బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ దొరికింది. విజయ్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తీసిన మూవీ కింగ్ డమ్. జులై 31న రిలీజ్ కాబోతోంది. ఎలాంటి పోటీ- ఉండొద్దని రెండు సార్లు వాయిదా వేస్తూ వచ్చారు. వారం కిందట భారీ అంచనాలతో హరిహర వీరమల్లు.. ఇప్పుడు చల్లబడ్డాడు. వీరమల్లుపై మిక్స్ డ్ టాక్ ఉండటంతో ఆ మూవీకి ఆదరణ తగ్గుతోంది. పైగా పదిహేను రోజుల దాకా పెద్ద సినిమాలు లేవు. కింగ్ డమ్ మీద ట్రైలర్ తో భారీగా అంచనాలు పెరిగాయి. టికెట్ రేట్లు- కూడా కొంత వరకు ఏపీలో పెంచారు. కాబట్టి రేట్ల విషయంలో పెద్దగా నెగెటివిటీ- లేదు. సితార సంస్థకు బలమైన బ్యాక్ గ్రౌండ్ ఉంది. అనిరుధ్ వల్ల తమిళ్ లో మార్కెట్ ఏర్పడింది. పైగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ వల్ల మూవీపై పాజిటివ్ వైబ్స్ పెరిగాయి. ఇలా అన్ని రకాలుగా కింగ్ డమ్ కు మంచి వాతావరణం ఏర్పడింది. ఏ మాత్రం హిట్ టాక్ వచ్చినా వసూళ్లు భారీగా పెరుగుతాయి. అందులో నో డౌట్. పైగా గురువారం రిలీజ్ అవుతోంది కాబట్టి లాంగ్ వీకెండ్ దొరికింది. ప్రస్తుతం థియేటర్లలో వీరమల్లు, మహావతార్ ఆడుతున్నాయి. వీరమల్లు జోరు తగ్గింది. మహావతార్ ఉన్నా మాస్ ఆడియెన్స్ కింగ్ డమ్ వైపే చూస్తున్నారు. కాబట్టి కొంచెం హిట్ టాక్ తెచ్చుకున్నా విజయ్ కెరీర్ కు ఇది బూస్ట్ అవుతుంది.

# ఉస్తాద్, ఓజిలను పూర్తి చేసే పనిలో పవన్



టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు- బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు- ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ ఈ ఏడాది సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.




# లాంగ్ గ్యాప్ తరవాత తెలుగు చిత్రలకు సమంత రెడీ

సమంత లాంగ్ గ్యాప్ తర్వాత మరో తెలుగు సినిమా చేసేందుకు రెడీ అయింది. గత కొంత కాలంగా బాలీవుడ్ మోజులో టాలీవుడ్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇటీవల నిర్మాతగా మరో అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందరు కొత్త నటీనటులతో ' శుభం' అనే చిన్న సినిమాను నిర్మించింది. థియేటర్స్ లో అంతగా మెప్పించని ఈ సినిమా ఓటీటీలో కాస్త సందడి చేసింది. సినిమా నిర్మాణంలో తొలి పెట్టుబడి పెట్టిన సమంతకు ఓటీటీ రూపంలో బాగానే గిట్టు-బాటు- అయింది. మంచి లాభాలు చూసింది. కానీ శుభం కు ముందు సమంత నిర్మాణంలో ఓ సినిమా స్టార్ట్ చేసింది. ఆ సినిమాలో తానె స్వయంగా నటిస్తూ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి బేబీ, అలా మొదలైంది చిత్రాల దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించనుంది. గతంలో వీరిద్దరి కాంబోలో 2019లో వచ్చిన ఓ బేబీ సూపర్ హిట్ గా నిలిచింది. గతేడాది సమంత బర్త్ డే సందర్భంగా ' మా ఇంటి బంగారం' అనే సినిమా అనౌన్స్ చేసారు. కానీ వివిధ కారణాల వలన ఈ సినిమాను చాలా కాలంగా పక్కన పెట్టేసింది సమంత. అప్పట్లో రిలీజ్ చేసిన గ్లిమ్స్ లో నందిని రెడ్డి - సమంత ఈ సారి వైలెంట్ జానర్ లో వస్తున్నారు అని హింట్ కూడా ఇచ్చారు. అయితే చాలా కాలంగా ఆగిన ఈ సినిమా తిరిగి షూటింగ్ స్టార్ట్ చేసుకోనుంది. ఈ ఏడాది సెప్టెంబరు లో షూట్ స్టార్ట్ చేయబోతున్నారు. షూటింగ్ త్వరగా ఫినిష్ చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు.

# గట్టి ప్లానింగ్ తో బెల్లంకొండ..?

బెల్లంకొండ శ్రీనివాస్ రీసెంట్ గా భైరవం సినిమాతో ప్రేక్షకులను పలకరించాడు. యువ హీరోల్లో మాస్ ఇమేజ్ తెచ్చుకున్న బెల్లంకొండ శ్రీనివాస్ చేస్తున్న సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా తన వరకు ది బెస్ట్ ఇస్తున్నాడు. భైరవం తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్ రెండు క్రేజీ సినిమాలతో వస్తున్నాడు. ఆ రెండు సినిమాలు కూడా రెండు డిఫరెంట్ స్టోరీస్ తో వస్తున్నాయి. సాగర్ చంద్ర డైరెక్షన్ లో టైసన్ నాయుడు.. సాగర్ చంద్ర డైరెక్షన్ లో టైసన్ నాయుడు సినిమా వస్తుంది. సాగర్ చంద్ర టాలెంటెడ్ డైరెక్టర్.. అతనితో బెల్లంకొండ చేస్తున్న సినిమా కూడా అంచనాలకు తగినట్టుగానే ఉంటుందని టాక్. సినిమాలో హీరో ఒక పవర్ ఫుల్ పోలీస్ రోల్ లో నటిస్తున్నాడు. ఈ సినిమా డిఫరెంట్ ట్రీట్మెంట్ తో వస్తుందని తెలుస్తుంది. ఇక ఈ సినిమాతో పాటు కిష్కింధపురి చేస్తున్నాడు.ఈ సినిమాను కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. డిఫరెంట్ కాన్సెప్ట్ తో హర్రర్ నేపథ్యంతో ఈ సినిమా వస్తుంది. ఈ సినిమాపై కూడా బెల్లంకొండ బాబు సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నాడట. ఈ రెండు సినిమాల విషయంలో మేకర్స్ పర్ఫెక్ట్ ప్లాన్ తో వస్తున్నారని తెలుస్తుంది. కిష్కింధపురి సినిమాలో అనుపమ హీరోయిన్ గా నటిస్తుంది. టైసన్ నాయుడులో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ హీరోయిన్ గా చేస్తుంది. ప్రతి సినిమాకు తను ఫుల్ ఎఫర్ట్స్ .. బెల్లంకొండ శ్రీనివాస్ ప్రతి సినిమాకు తను ఫుల్ ఎఫర్ట్స్ పెట్టి ఆడియన్స్ ని అలరించాలని చూస్తున్నాడు. ఐతే ఫలితాలు కొన్నిసార్లు పాజిటివ్ గా ఉన్నా లేకపోయినా తన టార్గెట్ రీచ్ అయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదన్నట్టుగా ప్రయత్నిస్తున్నాడు శ్రీనివాస్. భైరవం తో మంచు మనోజ్, నారా రోహిత్ తో కలిసి పనిచేశాడు బెల్లంకొండ హీరో. ఫ్యూచర్ లో కూడా మల్టీస్టారర్ సినిమాలకు ఎప్పుడు రెడీ అన్నట్టు చెబుతున్నాడు. బెల్లంకొండ హీరో నుంచి రాబోతున్న ఈ రెండు సినిమాలు ఆడియన్స్ కి మంచి ట్రీట్ అందిస్తాయని తెలుస్తుంది. టైసన్ నాయుడు, కిష్కింధపురి ఈ రెండు కూడా రెండు డిఫరెంట్ కథలతో ఆడియన్స్ ని అలరించడానికి రెడీ అవుతున్నాయి. ఒక మాస్ హిట్ కొట్టి తన స్టామినా ఇది అని ప్రూవ్ చేసుకోవాలని బెల్లంకొండ హీరో ట్రై చేస్తున్నాడు. రాబోతున్న ఈ రెండు సినిమాలు బెల్లంకొండ హీరో కలని నిజం చేసేలా ఉన్నాయి. అదే జరిగితే బెల్లంకొండ మాస్ ఆడియన్స్ సూపర్ హ్యాపీ అని చెప్పొచ్చు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613